ఎస్పీఆర్‌హిల్స్‌లో భారీ రిజర్వాయర్

- రెండు నెలల్లో పనులు పూర్తి
- నీటి కష్టాలకు పరిష్కారం
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

ఎస్పీఆర్ హిల్స్‌లో సిద్ధమవుతున్న భారీ నీటి రిజర్వాయర్

జూబ్లీహిల్స్,అక్టోబర్15: ప్రజల మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్న తెలంగాణ ప్రభుత్వం బస్తీల్లో నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్‌లో భారీ నీటి రిజర్వాయర్ ఏర్పాటు చేస్తున్నారు. దీంతో రహ్మత్‌నగర్, బోరబండ డివిజన్‌లలో గత యాభై ఏండ్లుగా నీటి ఎద్దడి ఎదుర్కొన్న ప్రజలకు ఎట్టకేలకు ఆ తిప్పలు తీరనున్నాయి. నగరంలోనే అత్యంత ఎత్తైన ప్రాంతంలో ఉన్న ఎస్పీఆర్ హిల్స్ ప్రజలు దశాబ్దాలుగా తాగునీటి సౌకర్యం లేక గతంలో తీవ్ర ఇబ్బందులు పడే వారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాంతాలు దిన దినాభివృద్ధి చెందడడంతో పదేండ్లలో పదింతలుగా జనాభా పెరిగిపోయింది. దీంతో ఒకప్పటి బోరబండ డివిజన్ నేడు 31 బస్తీలుగా, నాటి రహ్మత్‌నగర్ డివిజన్ 25 బస్తీలుగా విస్తరించింది. ఈ నేపథ్యంలో రోజురోజుకూ జనాభా పెరిగిపోతుండడంతో ఈ రెండు డివిజన్లలో తాగునీటి సరఫరా చేయడం జలమండలి అధికారులకు కష్టసాధ్యంగా మారిపోయింది. తెలంగాణ రాక ముందు అతి తక్కువ జనాభా ఉన్న ఈ ప్రాంతంలో వారం.. పది రోజులకోసారి వాటర్ ట్యాంకర్లతో నీళ్లు ఇచ్చిన అధికారులు తెలంగాణ ఆవిర్భావం తరువాత జనాభా గణనీయంగా పెరిగినప్పటికీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా గావిస్తున్నారు. బస్తీల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు బోరబండలోని 6 ఎంఎల్ రిజర్వాయర్‌కు అనుబంధంగా ఎస్పీఆర్ హిల్స్‌లో 1 ఎంఎల్ రిజర్వాయర్ ఏర్పాటు చేశారు. బోరబండ రిజర్వాయర్ నుంచి ఈ అదనపు రిజర్వాయర్‌కు ప్రతిరోజు 10 లక్షల లీటర్ల నీటిని పంపింగ్ చేస్తూ నీటి సరఫరా గావిస్తున్నారు. కాగా దశాబ్దాలుగా వెనుకబడిన ఈ ప్రాంతాలలో నాటి నీటి కష్టాలకు చెక్ పెడుతూ బోరబండ, రహ్మత్‌నగర్ డివిజన్‌లలో ఉన్న 56 బస్తీలలోని సుమారు 15 వేల మంది జలమండలి వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తాగునీటి సరఫరా గావిస్తున్నారు. నాడు ఇక్కడికి వాటర్ ట్యాంకర్‌లు వచ్చి నీటి సరఫరా గావిస్తేనే వారానికోసారి తాగునీరు అందేదంటే అతిశయోక్తి కాదు.

రిజర్వాయర్ పనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న జీఎం హరిశంకర్ (ఫైల్)

తుది దశకు పనులు..

బోరబండ, రహ్మత్‌నగర్ ప్రాంత ప్రజల కన్నీటి కష్టాలను తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సంకల్పించింది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చొరవతో మంత్రి కేటీఆర్.. ఎస్పీఆర్ హిల్స్‌లో భారీ రిజర్వాయర్, పైప్‌లైన్, పంప్ హౌస్ ఏర్పాటుకు రూ.11 కోట్లు మంజూరు చేయడంతో ఇటీవల ఇక్కడ 3 ఎంఎల్ రిజర్వాయర్ పనులు చేపట్టారు. ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చేపడుతున్న ఈ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ భారీ రిజర్వాయర్ సిద్ధమైతే ఇక్కడి ప్రజల కన్నీటి కష్టాలు శాశ్వతంగా తీరినట్లే అని చెప్పుకోవచ్చు. ఎస్పీఆర్ హిల్స్‌లో చేపడుతున్న భారీ రిజర్వాయర్ పనులను జలమండలి జనరల్ మేనేజర్ హరిశంకర్ ఇటీవల అధికారులతో కలిసి పరిశీలించారు.

వేగవంతంగా పనులు

ఎస్పీఆర్ హిల్స్‌లో రెండు నెలల్లో రిజర్వాయర్ పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రిజర్వాయర్ ఏర్పాటుతో బోరబండ, రహ్మత్‌నగర్ డివిజన్‌లలో ప్రజలకు సమృద్ధిగా తాగునీటిని అందిస్తాం. పనులు పూర్తయితే నగరంలో అందరికీ అందిస్తున్న మాదిరిగా ఇక్కడ కూడా రోజువిడిచి రోజు నీటి సరఫరా చేస్తాం. వేసవిలో ప్రజలకు నీటికి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేస్తాం. పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– హరిశంకర్, జీఎం, డివిజన్–6, జలమండలి

మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం

స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

జూబ్లీహిల్స్,అక్టోబర్15: రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రవేశ పెట్టిన బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేయడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మ్యానిఫెస్టోలో లేకుండా అనేక పథకాలను తీసుకువచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోతో ప్రజలకు మరింత మేలు జరుగుతుందని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అన్ని వర్గాల లకు ప్రాధాన్యత కల్పించారని మేధావులు పేర్కొంటున్నారు. మ్యానిఫెస్టోలో పొందు పర్చిన అంశాలతో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అంటున్నారు. గ్యాస్ సిలిండర్‌ను నాలుగు వందల రూపాయలకు అందించడం, రైతు బంధు పథకాన్ని పదహారు వేల రూపాయల వరకు దశల వారీగా పెంచుతామనడంతో రైతులు మరింత సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా మహిళలకు భృతి ప్రకటించడం, అందరికి సన్న బియ్యం పంపిణీ, కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా, ఆసరా పెన్షన్‌ల పెంపు, దివ్యాంగుల పింఛన్ పెంపు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి పెంపు, అగ్రవర్ణ పేదలకు రెసిడెన్షియల్ స్కూల్, ఉద్యోగుల సీపీఎస్‌పై అధ్యయన కమిటీ తదితర పథకాలను ప్రకటించడంతో ప్రజల్లో, ఉద్యోగులలో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి.

రూ.400 లకే సిలిండర్ సంతోషం

తెలంగాణ ప్రభుత్వం పేదలకు రూ. 400 లకే గ్యాస్ సిలిండర్ అందించాలని నిర్ణయించడం అభినందనీయం. వంట గ్యాస్ ధరలను విపరీతంగా పెంచడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. కూరగాయలకు, వంట సామగ్రికి మిం చిన గ్యాస్ ధరలతో వంటింటి బడ్జెట్ విపరీతంగా పెరిగిపోయింది. దీంతో ఇష్టంగా వంట చేసుకోవాలంటేనే కష్టంగా మారిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం వస్తే గ్యాస్ బండను రూ.400 కే అందిస్తామనడం చాలా సంతోషం. ఇది నాలాంటి గృహిణులందరికీ ఇది ఎంతో ఆనందం కలిగిస్తుంది.

–తాహెరా బేగం, రహ్మత్‌నగర్

ప్రతి కుటుంబానికి భరోసా

తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి రూ.5 లక్షల బీమా అందించడం ఆ కుటుంబానికి నిజమైన ధీమా కల్పిస్తుంది. ప్రభుత్వమే మొత్తం చెల్లించి బీమా ధీమా కల్పించడం గొప్ప విషయం. గతంలో పేదల బాగోగులు పట్టించుకున్న వారు లేరు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం పేదలందరి బాగోగులు చూస్తూ అందరికీ భరోసా కల్పిస్తున్నారు.

–లక్ష్మమ్మ, హెచ్ఎఫ్ నగర్

ఆరోగ్య బీమాతో అసలైన ధీమా

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన కేసీఆర్ మరో బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం. పేద, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించిన కేసీఆర్ మరో అడుగు ముందుకేసి రూ.15 లక్షల బీమా ప్రకటించడం గొప్ప విషయం. ఆరోగ్యమే మహాభాగ్యమని నమ్మి పేదలకు ఆరోగ్య బీమాతో ప్రజలకు అసలైన ధీమా కల్పించిన కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి. ప్రజలకు అసలైన ఆరోగ్య ధీమా కల్పించాలి.

–అనిల్, బోరబండ

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

బోరబండలోని మండపం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఎర్రగడ్డ, అక్టోబర్ 15: దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో అమ్మవారి మండపాలు, వివిధ ఆలయాల్లో పూజలు చోటు చేసుకున్నాయి. బోరబండ హరిహర క్షేత్ర దేవస్థానం ప్రాంగణంలో వెలసిన అమ్మవారు తొలి రోజు బాల త్రిపురసుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ఇన్‌చార్జి కల్వల సత్యనారాయణరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఇక అమ్మవారి మండపాల వద్ద బతుకమ్మ సంబురాలు వైభవంగా మొదలయ్యాయి. మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి బతుకమ్మ ఆటా పాటలతో పాల్గొంటున్నారు. బోరబండ వినాయకరావునగర్, ఆర్కేనగర్, బంజారానగర్, వీకర్‌సెక్షన్ తదితర ప్రాంతాల్లోని అమ్మవారి మండపాల వద్ద బతుకమ్మ సంబురాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

రక్తదాన శిబిరం

బోరబండలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని అక్బరీ వెల్ఫేర్ సొసైటీ, తలసీమియా అండ్ సికిల్‌సెల్ సొసైటీలు సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 150 మంది రక్తదానం చేశారు. అంతకు ముందు జరిగిన అవగాహన సదస్సులో రక్తదానం వల్ల జరిగే మేలు గురించి అక్బరీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్ వివరించారు. జంగీర్‌తో పాటు డాక్టర్ జుబేర్, డాక్టర్ చాంద్‌పాషా, మహ్మద్ ఇసాక్‌అహ్మద్, ఎండీ అన్సార్, ఎంఏ సత్తార్, కరీముద్దీన్, అబ్దుల్ కకరహీమ్, తౌఫిక్, ఎండీ సలావుద్దీన్, ఎస్‌కే షఫియుద్దీన్, సయ్యద్ అబ్రార్‌ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

–ఎర్రగడ్డ, అక్టోబర్ 15:

NOTICE
BEFORE THE HON'BLE NATIONAL COMPANY LAW TRIBUNAL HYDERABAD BENCH - 1
CP NO. 53/241/HDB/2022

Between:
M. Hanumantha Reddy,
Director of M/S. Aindhri Innovations Pvt. Ltd., H.No. 3-63, Vidhya Nagar Colony, Choutuppal, Choutuppal Mandal, Yadadri District - 508252, Telangana.
... Applicant

AND

1. **M/S. Aindhri Innovations Pvt. Ltd.,** CIN No.u74999TG201PTC117237 Having Office at, 4th Floor, Apurupa LNG,Tollywood Buliding, H.No.8-2-293/82, Road No.78, Film Nagar, Jubilee Hills Hyderabad.
...Respondent No. 1
2. **M. Lakshmi Narayana Pradeep** Director of M/S. Aindhri Innovations Pvt. Ltd., Flat No. 202, 2nd floor, JVS Hitex Pride, Hitex Road, Shilpa Layout, Green Hamlet, Kothaguda - 500084, Telangana.
...Respondent No. 2
3. **Bank of Maharashtra** Branch office: Kulkarni Building, 3/2/843, V.S. Road, Kachiguda, Hyderabad, 500027. Head Office: Lokmangal, 1501, Shivnagar, Pune, 411005.
...Respondent No. 3

As directed by the Hon'ble Hon'ble National Company Law Tribunal Hyderabad Bench – 1, Respondent No.1 and 2 are hereby informed that the Applicant M. Hanumantha Reddy has filed Company Petition No.53/241/HDB/2022 for oppression and mismanagement along with Interlocutory Applications vide I.A.191/2023, I.A.Nos.27/2023 and IA No.137/2023 for discovery of Original documents. As the notices sent earlier to R1 and R2 have been returned unserved with an endorsement "addressee left", the Hon'ble Tribunal on the request of the Applicant/petitioner vide its order dated 12.10.2023 has permitted for the issuance of Notice by way of publication for the appearance of Respondent No.1 and 2. The next date of hearing is on 13.11.2023. Hence this notice.

G.Anand Kumar
Advocate
(M) **9849471079**